ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్యవాదాలు

జీకే వీధి వైస్ ఎంపీపీ సప్పగిడ్డ ఆనందరావు

విశాలాంధ్ర - జీకే వీధి : గిరిజన చట్టాలకు మేము వ్యతిరేకం కాదని, గిరిజన చట్టాల పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన వాక్యాలు ఆదివాసిలకు మంచి శుభ పరిణామని గూడెం కొత్త వీధి వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనందరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1/70 చట్టం సవరించాలన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలతో ఆదివాసి గిరిజనులు అభద్రత భావనకి గురయ్యారని పేర్కొన్నారు. 1/70 భూ బదలాయింపు నిషేధ చట్టం తొలగించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని, ఆదివాసుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ప్రకటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలకు జీకే వీధి వైస్ ఎంపీపీ సప్పగిడ్డ ఆనందరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

గంధం జయలక్ష్మి లేని లోటు తీర్చలేనిది

సీపీఐ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ

విశాలాంధ్ర - చింతపల్లి : స్వర్గీయ గంధం జయలక్ష్మి లేని లోటు ఆ కుటుంబానికే గాక ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీకి తీర్చలేని లోటని ఆ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్య నారాయణ అన్నారు. ఈ నెల 5న హఠాన్మరణం చెందిన స్వర్గీయ గంధం జయలక్ష్మి పెద్దకర్మను ఆమె కుటుంబ సభ్యులు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎర్రబొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సెగ్గే సత్తిబాబు, ఆ పార్టీ సీనియర్ నేతలు పలువురితో కలసి చింతపల్లి వచ్చిన ఆయన ఆమె చిత్రపటానికి పార్టీ శ్రేణులతో కలిసి నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మన్య ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి స్వర్గీయ గంధం నరసింగరావు, జయలక్ష్మిలు చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఇంటినే పార్టీ కార్యాలయంగా చేసి పార్టీ శ్రేణులు అదరికీ పెద్దదిక్కుగా ఉన్న ఆ దంపతులు నేడు మన మధ్య లేకపోవడం విచారకరమన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లవలసిన బాధ్యత పార్టీ శ్రేణులుగా తమపై ఉందన్నారు. ఆదిశగా పనిచేసే ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ సీనియర్ నేతలు మఠం సూరి పడాల్, సేగ్గే కొండలరావు, ఇతర సీనియర్ నాయకులతో పాటు చింతపల్లి, రావికమతం మండలాల పార్టీ కార్యదర్శులు కార్యదర్శి పేట్ల పోతురాజు, గంగల జోగిరాజు, స్థానిక మాజీ ఉపసర్పంచ్ గంజారి రమణ, షేక్ రహిమాన్ (బుజ్జి), గంధం కుటుంబ సభ్యులు శశికళ, రవికుమార్, క్రాంతి కుమార్, అధిక సంఖ్యలో స్వర్గీయ గంధం నర్సింగరావు, జయలక్ష్మి ల అభిమానులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పీసా చట్టం శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి

ఎంపీడీవో శ్రీనివాసరావు

విశాలాంధ్ర - చింతపల్లి : స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలోనూ, అదే క్రమంలో వెలుగు కార్యాలయంలోనూ పిసా చట్టం పై అవగాహన తరగతులు ముచ్చటగా 3వ రోజు దిగ్వి జయంగా నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతుల కార్య క్రమాలలో రోజుకు 200 మంది చొప్పున పంచాయతీ ప్రజా ప్రతినిధులు, డ్వాక్రా మహిళలు, లకు ఈ తరగతులు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమాల పరిశీలన నిమిత్తం విశాఖపట్నం జిల్లా నుండి ప్రత్యేక అధికారిగా చిన్నారావు హాజరై జరుగుతున్న శిక్షణా తరగతుల పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ శిక్షణ తరగతులు ఈనెల 21 వ తేదీ వరకు షెడ్యూలు ప్రకారం జరుగు తాయని ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

వైద్య విద్యార్థులు బావితరాలకు ఆదర్శం కావాలి

జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : ప్రధమ సంవత్సరం వైద్య విద్యార్థులు భావితరాల విద్యార్ధులకు ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ హితవు పలికారు. విద్యతో పాటు సామాజకి సేవా కార్యక్రమాలు నిర్వ హించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ శనివారం స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించారు. అనాటమీ విభాగంలోని బయోకెమిస్ట్రీ, హిస్టోలజీ ల్యాబ్, బోధనా తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులతో మాట్లాడుతూ సామాజిక సేవా క్లబ్, సాంస్కృతి కార్యక్రమాల క్లబ్, డ్రాయింగ్ క్లబ్లు ఏర్పాటు చేయాలని విద్యార్థులకు సూచించారు. వైద్య విద్యార్థులకు ఫోటో గ్రఫీ, వీడియో గ్రఫీలో ఆసక్తి ఉంటే ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేద్దామన్నారు. క్లబ్బులు, సామాజిక సేవా కార్యాక్రమాలు నిర్వహణకు నిధులు మంజూరు చేస్తామని చెప్పారు.

భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చేయండి

అనంతరం మెడికల్ కళాశాల నిర్మాణ సంస్థ ప్రతినిధులు, ఇంజనీరింగ్ అధికారులతో భవన నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. అదనపు వర్కర్ల ను నియమించి నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీ అధికారులు, గ్రామీణ నీటి సరఫరా విభాగం, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సందర్శించి మురుగు కాలువల చర్యలు చేపట్టాలన్నారు. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుపై ఆరా తీసారు. ఏర్పాటు బ్లాక్1 ఏప్రిల్ లోను, బ్లాక్ 2 ఆగస్టు, బ్లాక్ 3 జూన్ నెలలో పూర్తి చేస్తామని ఇంజనీరింగ్ అధికారులు వివరించారు. వసతి గృహాలను ఏప్రిల్ నెల నాటికి పూర్తి చేస్తామని పేర్కొన్నారు. వైద్య విద్యార్థినీ, విద్యార్థుల వసతి గృహాలను సిబ్బంది నివాస గృహాలను మే నెలలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. నెట్ వర్కు కవరేజి, కాలేజీ బస్సులు ఆడిటోరియం, ఆట స్థలం ఏర్పాటు చేయాలని వైద్య విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు.

పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం

విశాలాంధ్ర - చింతూరు : అల్లూరి సీతా రామరాజు జిల్లా చింతూరు పోలీస్ స్టేషన్ ఆవరణం లో శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఆవరణం లో వున్న చెత్త చేదారం, పిచ్చి మొక్కలు, తొలగించారు. చెత్త ను తొలి గించిన అనంతరం చీపుర్లతో ఆవరణం శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో యస్ఐ రమేష్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మండల మహిళా సమాఖ్య ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్

విశాలాంధ్ర - గంగవరం : స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్య క్రమంలో భాగంగా శనివారం గంగవరంలోని మండల మహిళా సమైక్య కార్యాలయం ఆవరణలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. వెలుగు ఏపీఎం షణ్ముఖరావు, మండల మహిళా సమైక్య అధ్యక్షు రాలు చిన్నారి ఆధ్వర్యంలో సమైక్య కార్యవర్గ సభ్యులు వెలుగు సిబ్బంది కార్యాలయం ఆవరణ లోని తుప్పలను నరికి పరిసరాలను పరిశుభ్ర పరిచారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది గంగారత్నం, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల నుండి జీసీసీ కాఫీ కొనుగోలు

విశాలాంధ్ర - జికె వీధి : పెదవలస పంచాయతీ పరిధి రం పులు గ్రామంలో రైతుల నుండి ఆర్గానిక్ కాఫీ ని జిసిసి సేల్స్ మెన్. వి.మా ధురి కొను గోలు చేశారు. ఆమె మాట్లాడుతూ జిసిసి మేనేజింగ్ డైరెక్టర్ కల్పనా కుమారి ఐఏఎస్ ఆదేశాల మేరకు ఆర్గానిక్ సర్టిఫికెట్ కలిగిన రైతులు వద్ద నుండి కాఫీ కిలో 330 రూపాయలుకు గిరిజన సహకార సంస్థ. కొనుగోలు చేస్తున్నమన్నారు. కాఫీ ఎంత కొనుగోలు అనేది రైతుకు రసీదు అందజేయడం జరుగు తుందన్నారు. గిరిజన సహకార సంస్థ ఎక్కువ ధరకు కాఫీ కొనుగోలు చేస్తుందని ప్రైవేట్ వ్యాపారస్తులకు కాఫీ అమ్మి రైతులు మోసపోవద్దని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గబులంగి భవానికుమారి ఉన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు

ఎంపీడీవో ఎస్‌కెవిప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ జెఈ సాయి

విశాలాంధ్ర - కొయ్యూరు : మండలంలో వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి నివారించేందుకు అత్యవసర చర్యలు చేపట్టడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి ఎస్కెవి ప్రసాద్ ఆర్డబ్ల్యుఎఫ్ జేఈ సాయి తెలిపారు. శనివారం మండల కార్యాలయం వద్ద పాడైపోయిన బోర్లు మర మ్మతులు చేపట్టేందుకు ఆటోను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నీటి ఎద్దడిని నివారించేందుకు అత్యవసరం సమయాల్లో ఈ వాహనం ద్వారా ఆయా గ్రామా లకు వెళ్లి మంచినీటిబోరులను తక్షణమే మరమ్మతులు చేపట్టి త్రాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపడతారని తెలిపారు. ఏ గ్రామంలో అయినా బోరు మరమ్మతులు గురైతే వెంటనే సంబ ంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు సమాచారం అందించిన వెంటనే బోర్లను మరమ్మత్తు లు చేపట్టి ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా తీర్చేందుకు కృషి చేస్తారని ఆయన తెలిపారు.

కొత్తపల్లిలో కుట్టు శిక్షణ తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర - గొలుగొండ : కొయ్యూరు మండలం అంతాడ పంచాయితీ కొత్తపల్లి గ్రామం లో హిమగిరి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యం లో గిరిజన మహిళలకు కుట్టుశిక్షణ కేంద్రం మూడు నెలల పాటు నేర్చుకొనుటకు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిమగిరి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సెక్రటరీ యం.సత్తిబాబు పాల్గొని మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామంలో మహిళలకు టైలరింగ్ శిక్షణ మూడు నెలలు పాటు ఉచితం గా ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ కాలం పూర్తి అయిన వెంటనే సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణ బాగా నేర్చుకునట్లుయితే చాలా గిరిజన గ్రామాలలో ఆసక్తి ఉన్న మహిళలు అందరికీ రాబోయే కాలంలో చాలా కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలోఎ.వి.భగవాన్ అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ పాల్గొని మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా టైలరింగ్ నేర్చుకున్న మహిళలకు స్వయం ఉపాధికి దోహద పడుతుందని అందుకు ప్రతి మహిళా పట్టుదల తో ఈ యొక్క శిక్షణ వినియోగించు కోవాలని తెలియజేసారు. ఈ శిక్షణ కార్యక్రమం లో లిఫ్ట్ రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ సి హెచ్ వి యస్ ఆర్ ప్రసాద్ గారు పాల్గొని మాట్లాడుతూ గతంలో ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది అని తెలియజేసారు. ఈ కార్యక్రమ లో హెల్ప్ సంస్థ సెక్రెటరీ జి.శ్రీనిబాబు, రేవతి చార్టబుల్ ట్రస్ట్ డైరెక్టర్ బి.శివ లిఫ్ట్ సంస్థ గౌరవ అధ్యక్షులు వి.అప్పారావు, సి.ఆర్.డిఎస్ డైరెక్టర్ యస్. నూకరాజు , మారుతి విలేజ్ ఫుడ్స్ డైరెక్టర్ కె.శేషుబాబు గ్రామంలో పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా నందీశ్వరుడి జాతర మహోత్సవాలు

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : మండలంలోని కొర్రా పంచాయతీ కేంద్రంలో జరుగుతున్న నందీశ్వరుడి జాతర మహోత్స వాలను శనివారం, ఆదివారం రెండు రోజులుగా జరుగుతున్న మహోత్సవాల భాగంగా ప్రత్యేక పూజలను గిరిజనులు ఘనంగా నిర్వ హించారు. అనంతరం ఆలయ మైదాన ప్రాంగణంలో గిరిజన సంప్రదాయ నృత్యం థింసాను అస్వాదిస్తూ ఆనందంగా పండుగను జరుపుకుంటున్నారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అర్జున్, ఎంపీటీసీ సభ్యురాలు విజయ, ఉప సర్పంచ్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు

మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : మున్సిపల్ ఉద్యోగులు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోక తప్పదని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు.శనివారంవార్డు పర్యటనలో భాగంగా పురపాలక సంఘం పరిధిలో గల పాత బస్టాండ్, బంధం వారి వీధి, రాయగడ రోడ్డు, వరహాల గెడ్డ నందు జరుగు పారిశుధ్య పనులను పర్యవేక్షించారు.వరహాల గెడ్డ నందు పేరుకుపోయిన ప్లాస్టిక్ మరియు సిల్టును జెసిబి తో తొలగింపు పనులను పర్యవేక్షించిన అనంతరం మున్సిపల్ పార్కు, బెలగాం అన్న క్యాంటీన్ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ను సందర్శించారు. పారిశుధ్య పనులను చేయించడంలో అలసత్వం వహించిన 10వ వార్డు ఐదవ సచివాలయం శానిటేషన్ సెక్రటరీకి, మేస్త్రికి మెమోలు జారీ చేసారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ పకీరు రాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వినయ్, శానిటేషన్ సెక్రెటరీలు అచ్యుత్, వెంకటరమణ, వెంకటేష్ మరియు మేస్త్రిలు సాయి గోపాల్ పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంపై అవగాహన

విశాలాంధ్ర - సాలూరు : రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు ప్రతీ నెల మూడవ శనివారం స్వచ్ఛ అంధ్ర - స్వచ్ఛదివస్ కార్య క్రమం విద్యాసంస్థలలో నిర్వహిస్తున్నామని అందులో భాగంగా శనివారం ప్రభుత్వ ఐటిఐ విద్యార్ధులతో కార్యక్రమం నిర్వహించినట్లు ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ కోట్ల శ్రీనివాసరావు తెలిపారు.తొలుత విద్యార్థులు,అద్యాపకులతో కలిసి కళాశాల ప్రాంగణాన్ని శు భ్రం చేశారు.పరిసరాలలో చెత్తను స్వయంగా ప్రిన్సిపాల్ చీపురుపట్టి శుభ్రం చేశారు. అనంతరం కళాశాల విద్యార్థులతో కలిసి పట్టణంలో 24 వ వార్డులో ప్రజలకు చెత్త శుద్ధి పై అవగాహన కల్పించారు.డస్ట్ బిన్ వాడకం,పర్యావరణ పరిరక్షణ,పరిశుభ్రతల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. తడిచెత్త, పొడిచెత్త నిర్వహణ పై మున్సిపల్ సిబ్బందితో కలసి అవగాహన కల్పించారు. మున్సిపల్ కమీషనర్ సత్యన్నారాయణ తో కలిసి స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి విద్యార్థులతో కలసి మానవహారం నిర్వహించారన్నారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ స్వచ్ఛత మన ఆరోగ్యానికి చాలాముఖ్యమన్నారు.ప్రతీ ఒక్కరు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ కళాశాల సిబ్బంది, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో నీటి ఎద్దడి నివారించండి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పట్టణ ప్రజలకు వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లను భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. శనివారం ఆ పార్టీ నాయకులు వంగల దాలినాయుడు, కోలాకిరణ్, శిరసపల్లి శ్రీనివాస్ తదితరులు కమిషనర్ ను కలిసి మున్సిపాలిటీ నివేదిస్తున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ప్రతిరోజు తాగునీటిని కుళాయిల్లో సమయపాలనతో సరఫరా చేయాలన్నారు. దీనికిగాను ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పట్టణంలో ప్రతిరోజు పారిశుధ్య పనులు చేపట్టాలని కోరారు. అవసరమైన సిబ్బందిని తక్షణమే నియమించి, పారిశుధ్య సిబ్బందిపై పని భారాన్ని తగ్గించాలన్నారు. డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కరించాలని,దోమల నివారణకు ఫాగింగ్ తో సహా తగు చర్యలు చేపట్టాలని కోరారు. లబ్ధిదారులు ఎదురుచూస్తున్న టిడ్కో గృహాలు అందజేయా లన్నారు. మున్సిపాలిటీలో ఎటువంటి సమస్య లేకుండా తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ కు వినతిపత్రాన్ని అందజేశారు.

పగడ్బందీగా ప్రారంభమైన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు పగడ్బందీగా ప్రారంభమయ్యాయి. చీఫ్ సూపరెంటెండెంట్ శివప్రసాద్ పర్యవేక్షణలో ఈ పరీక్షలు జరుగు తున్నాయి. నేటి నుండి ఈ నెల 19వ తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయని ఆయన తెలిపారు. చిన మేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో పాటు గరుగుబిల్లి మండలం రాయివలస కెజిబివి నుండి ఇంటర్ విద్యార్థులు ఇక్కడ పరీక్షలు రాస్తున్నారు. జనరల్ విభాగానికి చెందిన 20 మంది చొప్పున ఉదయం మధ్యాహ్నం రాస్తుండగా ఒకేషనల్ కు చెందిన ప్రథమ సంవత్సరం విద్యార్థులు 57మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 70మంది పరీక్షలు రాస్తున్నారు. ఎటువంటి అవకతవకలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు సూపరింటెండెంట్ శివప్రసాద్ తెలియజేశారు.

పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రం చేసిన పోలీసులు

విశాలాంధ్ర - పాచిపెంట : మండల కేంద్రమైన పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆవరణలో ఉన్న చెత్తాచెదారాలను వెంకట్ సురేష్ ఆధ్వర్యంలో శనివారం శుభ్రం చేశారు ఈ సందర్భంగా ఎస్సై వెంకట సురేష్ మాట్లాడుతూ ప్రతి శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న చెత్తాచెదారులను శుభ్రం చేయడంతో పాటు చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను కూడా తొలగించడం జరుగుతుందని అన్నారు. శనివారం నాడు ఎన్ని పనులు ఉన్నా పోలీస్ స్టేషన్ సిబ్బంది పరిసరాలను పరిశుభ్రపరచడంతోపాటు పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమం చేపడుతున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిబ్బందితోపాటు హెచ్సీలు పాల్గొన్నారు.

డ్రోన్ల సహాయంతో నాటు సారా తయారీ స్థావరాలపై దాడులు

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : మండలంలోని చినమేరంగి సర్కిల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టివి తిరుపతిరావు ఆధ్వర్యంలో డ్రోన్ల సహాయంతో నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో చినమేరంగి దళిత వాడకు చెందిన 7 నాటు సారా తయారీ బెల్లపు ఊటలతో ఉన్న డ్రమ్ములను వెలికి తీసి ఊటలను ధ్వంసం చేశారు. ఆ డ్రమ్ములను పూర్తిగా కాల్చివేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చినమేరంగి ఎస్సై వి.అనిష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్య భద్రత

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : రాష్ట్ర ఆరోగ్య శాఖ ఇచ్చిన ఆదేశాల మేరకు జియ్యమ్మవలస ప్రాదమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు డాక్టర్ పి. జగదీష్ తెలిపారు. ఆస్పత్రి పరిసరాల పరిశుభ్రత కూడా ఆరోగ్యంలో భాగమేనని నాతో పాటు సిబ్బంది ప్రతిరోజు కొంత సమయాన్ని కేటాయించి పరిసరాల శుభ్రత మన బాధ్యతగా భావించిన నాడే ఈ ప్రతిజ్ఞ నెరవేరుతుందని తెలిపారు. అనంతరం సిబ్బందితో పరిసరాలను శుభ్రం చేస్తూ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బందితోపాటు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర - పార్వతీపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది జిల్లా పోలీస్ కార్యాలయం చుట్టూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ద్వారా పరిశు భ్రత చేశారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సూచించిందని,రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయం ప్రాంగణం చుట్టుపక్కల ఉన్న పరిసరాలను స్వచ్ఛంద కార్యక్రమం ద్వారా భాగంగా పరిశు భ్రం చేశారు. అదేవిధంగా జిల్లా పోలీస్ కార్యాల యంలో ఉన్న డిసిఆర్బి, ఎస్బి, కమ్యూనికేషన్, మహిళా సెల్,డిపిఓ,ఆర్మ్ రిజర్వు ఆఫీసులను ఎస్పీ సూచనల మేరకు ఆఫీసు అధికారులు సిబ్బంది తమ కార్యాలయాలని శుభ్రం చేయడంతో పాటుగా చుట్టుపక్కల పరిసరాలలో వుండే చెత్తా చెదారం, పిచ్చి మొక్కలను, పచ్చికను తొలగించి పరిశుభ్రం చేశారు.ఎస్పీ మాట్లాడుతూ మన చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు పరిశు భ్రంగా ఉన్నప్పుడే ఆహ్లాద కరమైన, ప్రశాంతమైన వాతావరణం నెలకొం టుందని, మనసు ప్రశాంతతతో కూడి ఆరోగ్యకర వాతావరణంలో, క్రమశిక్షణగా విధులు నిర్వర్తించొచ్చన్నారు.ఎస్పీ పిలుపు మేరకు జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల, ఎస్డిపిఓ, సర్కిల్ కార్యాలయాల అధి కారులు, సిబ్బంది పాల్గొని వారి స్టేషన్లు/ కార్యాలయాలు శుభ్రం చేయడంతో పాటుగా చుట్టుపక్కల పరిసరాలలో వుండే చెత్తా చెదారం, పిచ్చిమొక్కలను, పచ్చికను తొలగించి పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు డిసిఆర్బి సిఐ సుధాకర్, ఎస్బీ సిఐ రమేష్, ఏఆర్ ఆర్ఐ రాంబాబు, కార్యాలయంలో పనిచేసే ఎస్సైలు ఆర్ఎస్ఐలు మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధుల వ్యాప్తి అరికట్టవచ్చు

విశాలాంధ్ర - బెలగాం/గరుగుబిల్లి : పరిసరాల పరిశుభ్రతతో వ్యాదులు వ్యాప్తి అరికట్టవచ్చుని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రావివలస పిహెచ్సీ శనివారం సందర్శించారు. ఆసుపత్రి పరిసరాలు,ప్రాంగణాన్ని తనిఖీ చేసి పరిశుభ్రతా తీరు గమనించారు. వైద్యులు, సిబ్బందితో కలిసి ఆసుపత్రి ప్రాంగణంలో చెత్తను ఊడ్చారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించి పరిశుభ్రత ఆవశ్యకతపై నినాదాలు చేశారు. ఆసుపత్రిలో బయోమెడికల్ వ్యర్థాలు, టాయిలెట్ల నిర్వహణ శుభ్రత తీరు పరిశీలించారు. కలర్ కోడ్ బిన్స్‌ను సక్రమంగా ఉపయోగిం చాలన్నారు. వైద్య సేవలు అందిస్తున్న తీరు, రికార్డులు, ల్యాబ్, లేబర్ రూం తనిఖీ చేసారు. డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ ప్రతీ నెలా మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన పెంపొందిం చాలన్నారు. అపరిశుభ్రమైన పరిసరాలు అనేక వ్యాదులను కారణమవుతాయని పేర్కొన్నారు. పి హెచ్సీలు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు ఆసుపత్రులు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర జిల్లా ఆరోగ్య శాఖ నోడల్ అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 37ప్రాథమిక, 5పట్టణ ఆరోగ్య కేంద్రాలు మరియు గ్రామీణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించారన్నారు. కార్యక్రమ వివరాలన్నీ ప్రతీ పి హెచ్సీకి నిర్దేశించిన యూజర్ ఐడి ద్వారా వెంటనే సాసా (ఎస్ఎ ఎస్ఎ) యాప్ లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి.జగన్మోహన రావు, డాక్టర్ ఎం.వినోద్ కుమార్, వైద్యాధికారి డాక్టర్ కె.కార్తీక్, కార్యాలయ డెమోలు యోగీశ్వ రరెడ్డి, సన్యాసిరావు, సూపర్వైజర్లు ప్రకాష్, సన్యాసమ్మ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పదో తరగతిలో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం : కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాలో పదవ తరగతి ఫలితాల్లో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. కొందరు విద్యార్థులు కొన్ని సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్నట్లు గురువారం నిర్వహించిన పల్లెనిద్రలో గమనించడం జరిగిందని అన్నారు. అటువంటి వారందరూ సబ్జెక్టుపై మంచి పట్టు సాధించేలా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులందరూ ఒకేలా ఉండరని, వారికి అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించాలని కలెక్టర్ ఉద్బోధించారు. క్లస్టర్ ఉపాధ్యాయు లతో పార్వతీపురం మండలం కొత్త వలసలోని కొత్త పోలమ్మ పురపాలక ఉన్నత పాఠశాలలో శనివారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ నెల వరకు సిలబస్‌ను పూర్తి చేయడంపై క్లస్టర్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి విద్యా తీరు విశ్లేషణ ఆధారంగా వారికి తగిన బోధన చేయాలని తెలిపారు. సీ, డీ గ్రేడ్ విద్యార్థులను దత్తత తీసుకొని ప్రత్యే కంగా బోధించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారి డాక్టర్ నల్ల తిరుపతి నాయుడు, ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు, క్లస్టర్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్ నిర్వహణ

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : శనివారం కురుపాం నియోజకవర్గంలో గుమ్మలక్ష్మీపురం టిడిపి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గ ప్రజలు తమ, తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. నియోజకవర్గంలో సుమారుగా 80 అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించి పరిశీలించారు. ప్రజా ధర్బార్‌లో భాగంగా కొమరాడ మండలం పూర్ణపాడు - లాబేసు వంతెన నిర్మాణం పూర్తి చేయాలని కెమిశెల గ్రామస్థులు ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చారు. గ్రామస్థులు మాట్లాడుతూ నాగావళి నదిపై వంతెన నిర్మాణం పూర్తైతే కొమరాడ మండలంలో సుమారు 40 గిరిజన గ్రామాలకు ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యేకి విన్నవించారు. ఎమ్మెల్యే సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు.

ముంపు కుటుంబాలను కాలనీలకు తరలించండి

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : పోలవరం ప్రాజెక్టు ముంపు బాధిత కుటుంబాలను నూతనంగా నిర్మించిన కాలనీలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కి సంబంధించిన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయడం జరుగుతుందన్నారు. రంపచోడవరం డివిజన్ లో రెండు, చింతూరు డివిజన్లో నాలుగు ఆర్అండ్ఆర్ కాలనీలో ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పోలవరం ప్రాజెక్ట్ ముంపునకు గురైన గిరిజనులకు ల్యాండ్ టు ల్యాండ్ మంజూరుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గిరిజనేతరులు గోకవరంలో చాలామందికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ గృహాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మిగిలిన అర్హులకు ఇంకా కొన్ని గృహాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. చింతూరు డివిజన్లో జులై, ఆగస్టు నెలలలో వచ్చే వరదలకు ముందుగానే కొన్ని ఆర్ అండ్ ఆర్ కాలనీల పనులను పూర్తిచేసే విధంగా తీసుకుంటున్న చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ముంపు బాధితులను పూర్తిస్థాయిలో పరిశీలించి వారి అర్హతను బట్టి నివేదికల ప్రకారం ప్యాకేజీ రాని వారికి ప్యాకేజీ అమలు కొరకు తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలవరం ప్రాజెక్ట్ కు సంబంధించి ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్, ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఏర్పాటు చేసిన సమావేశాలకు ప్రత్యేక ఉప కలెక్టర్లు హాజరు కాకపోవడాన్ని తప్పు పట్టిన కలెక్టర్ ఇకపై గైర్హాజరు అయిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమీక్షలో కలెక్టరేట్ నుండి ప్రత్యేక కలెక్టర్ సరళ వందన, వర్చువల్‌గా పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి వి.అభిషేక్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్ప శ్రీ ఇతర అధికారులు పాల్గొన్నారు.

సీతానగరంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర - సీతానగరం : స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలములోని పెదభోగిలపంచాయతీలో శనివారం నాడు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు, ఎంపిడిఓ పాండ్రంకి త్రివిక్రమరావు పంచాయతీ విస్తరణ అధికారి కుమార్ వర్మ ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.ప్రజలచేత శానిటేషన్ పై అవగాహన అధికారులే స్వయంగా పరిసరాలను పరిశుభ్రత చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యాలయాల్లో స్వయంగా చెయ్యడంతో పాటు అన్ని గ్రామాల్లో కార్యక్రమాన్ని ప్రభుత్వాదేశాలు సూచనలు మేరకు నిర్వహించారు.చెత్తనుండి సంపద తయారుకేంద్రంలను పర్యవేక్షణ చేసి మరింత బాగా పనిచేసేందుకు సూచనలు ఇచ్చారు. ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ సమయంలో తడిచెత్త, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వమని అవగాహన కల్పించడం జరిగింది. చెత్త సంపద కేంద్రాల పరిసరాలను శుభ్రం చేయించడం జరిగింది. వర్మీ కంపోస్టు తయారీని పరిశీలించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛ దివస్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో మూడవ శనివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని దిగ్విజంగా నిర్వహించడం జరిగిందని జిల్లా పంచాయతీ అధికారి తెలిపారు. మండలంలోని 35 గ్రామపంచాయతీలో కార్యక్రమాన్ని చేపట్టినట్లు మండల అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ సూర్యదేముడు, వెలుగు ఏపిఎం శ్రీరాముల నాయుడు, ఉపాధి హామీ పథకం ఏపిఓ భాను, గృహ నిర్మాణ శాఖ ఏఈ జానకిరామ్, పెదభోగిల సర్పంచ్ తేరేజమ్మ గరికయ్య సర్పంచ్ అరవింద్ కుమార్, నాయకులు సాలహరి, బుడితి శ్రీనివాసరావు, ఇజాడ రాంబాబు, సబ్బాన శ్రీనివాసరావు,పంచాయతీ కార్యదర్శి రమేష్, అంగన్వాడీ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది, హరిత రాయబారులు, మహిళా సంఘాలు, వెలుగుసిబ్బంది పాల్గొన్నారు. 35 పంచాయతీల్లో జరిగిన కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు హరిత రాయబారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అన్ని గ్రామాల్లో ర్యాలీలు కూడా నిర్వహించామని తెలిపారు.

అధికారుల అనాలోచిత నిర్ణయాలు సరికావు : ఉపాధ్యాయులు

విశాలాంధ్ర - బెలగాం : ఈ ప్రభుత్వం కొత్తగా క్లస్టర్ కాంప్లెక్స్ లో పెట్టి మధ్యాహ్నం ఒంటిగంట నుండి 5 వరకు షెడ్యూలు ఇవ్వడం జరిగింది. 5 గంటలకి అటెండెన్స్ వేయటం ఉపాధ్యాయులు యాప్ లోకి వెళితే 5.30 తర్వాత మాత్రమే 18 పడుతుందని తెలియజేయడం సమంజసం కాదని ఉపాధ్యాయులు వాపోతున్నారు. అధికారులు ఏం ఆలోచిస్తున్నారో అర్థం కావడం లేదని ఈరోజు మూడుసార్లు అటెండెన్స్ వేయమని చెప్పడం దానికి తగ్గట్టుగా యాప్ లో అవకాశం లేకపోవడం బాధాకరమని ఉపాధ్యాయులు బాధపడుతూ ఐదుకు కాంప్లెక్స్ అయిపోయిన 5.30 వరకు అటెండెన్స్ కోసం ఎదురు చూడడం గ్రౌండ్ అంతా వ్యాపించి ఉండడం పద్ధతి కాదని అధికారులను ఉపాధ్యాయులు కోరుతున్నారు. రానున్న స్కూల్ కాంప్లెక్స్ లోనైనా సరైన విధానాన్ని అవలంబించమని పిఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అమరపు సూర్యనారాయణ అధికారులను కోరారు.

చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర - చింతూరు : ప్రతీ నెల మూడవ శనివారం ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా విభాగం, స్వచ్ఛతా కమిటీ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె రత్న మాణిక్యం తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కళాశాల జాతీయ సేవా విభాగ వాలంటీర్లు తో కలిసి విద్యార్థినీ విద్యార్థులు చింతూరు బస్టాండ్ ఆవరణలో పిచ్చి మొక్కలను తొలిగించి బస్టాండ్ పరిసరాలను శుభ్రం చేసారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ యం శేఖర్, జి. వెంకటరావు,ఆర్ చి హెచ్ నాగేశ్వరరావు,డాక్టర్ వై పద్మ, కె శకుంతల, జి. హారతి, యస్ అప్పనమ్మ, కె శైలజ, యం. నాగమోహన్ రావు,సి హెచ్ రాజబాబు, కె.శ్రీలక్ష్మి, యన్ ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి.సాయికుమార్, బి శ్రీనివాసరావు, నూనె రమేష్, వి.శీనయ్య, సుబ్బారావు, మంగయ్య, కన్నయ్య తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టండి

గ్రామీణ నీటిపారుదల శాఖకు ఎంపీడీవో శ్రీనివాసరావు సూచన

విశాలాంధ్ర - చింతపల్లి : రాబోవు వేసవిలో మండలంలో త్రాగునీటి సమస్య తలెత్త కుండా తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామీణ నీటిపారుదల శాఖ ఉద్యోగులకు ఎంపీడీవో శ్రీనివాసరావు సూచించారు. ఈనెల 6 నుండి 15వ తేదీ వరకు నిర్వహించిన సమ్మర్ క్రాస్ ప్రోగ్రాం ముగింపు కార్య క్రమాన్ని చింతపల్లిలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ ఏడాది మండలంలో ప్రజలకు త్రాగునీరు సమస్య లేకుండా చూడాలని గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో సమ్మర్ క్యాష్ ప్రోగ్రామ్ లో భాగంగా బోర్లు మరమ్మత్తులు చేయించడం, ఎక్కడైనా బోర్లు, త్రాగునీటి పథకాలు మరమ్మత్తులకు గురైతే మండల పరిషత్ కు, లేదా గ్రామీణ నీటిపారుదల శాఖ, గ్రామపంచాయతీ లకు సమాచారం అందిస్తే తక్షణం ఆ సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటిపారుదల శాఖ ఏఈ స్వర్ణలత, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బందలుప్పి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర - బెలగాం : స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం మండలం బందలుప్పి వైద్యాధికారి డాక్టర్ ఎన్.ఎం.కె తిరుమలప్రసాద్, డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిసరాలను పరిశీలన చేసి పారిశుభ్రంలో పాల్గొని సిబ్బందికి పరిశుభ్రతపై అవగాహన చేసి తదుపరి పారిశుధ్యం ప్రతి నెల 3వ శనివారం చేసి పరిసరాలను శుభ్రం చేయించమని సూచించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలు శుభ్రతగా ఉన్నప్పుడు ఎటువంటి ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని, అందుచేత ప్రతి ఒక్కరూ పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా కాన్పుల గది, ల్యాబ్, మందులు గది, ఓపి రూం, వార్డులు, మొత్తం పరిశుభ్రత చేయించి వైద్య సిబ్బంది కూడా పిహెచ్సీ పరిశుభ్రంగా ఉంచాలని వాటి వలన ఎటువంటి రోగాలు సోకవని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శ్రీరాములునాయుడు, జయగౌడ్, నాగమ్మ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించండి

ప్రజలకు ఎంపీడీవో శ్రీనివాసరావు పిలుపు

విశాలాంధ్ర - చింతపల్లి : వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఆలోచన చేయాలని ఎంపీడీవో యూ ఎస్ వీ శ్రీనివాసరావు అన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం శ్రమదానం చేయాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని ఉద్దేశించి ఈ రోజు (శనివారం) మండలం లోని అన్ని పంచాయతీలలో స్వచ్ఛ ఆంధ్ర .. స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఆయా పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, మండల పరిషత్, పంచాయతీ సిబ్బంది సచివాలయ ఉద్యోగులతో కలిసి మండల పరిషత్ కార్యాలయం పరిసరాలలో చెత్తను తొలగించి స్వచ్ఛ ఆంధ్ర... స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఇంటింటికి వెళ్లి తడి చెత్త పొడి చెత్త సేకరించాలని, ఎప్పటికప్పుడు వాటర్ ట్యాంక్స్ క్లోరినేషన్ చేయించాలని డ్వాక్రా మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ డబ్ల్యు పిసి షెడ్డు నిర్వహణను పరిశీలించారు. ఇదే క్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల్లో పరిశుభ్రత, వాటర్ ట్యాంకులు పరిశుభ్ర పరచి క్లోరినేషన్ చేయుట తదితర విషయాలపై పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది సచివాలయ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, గుమస్తా అంబేద్కర్, మండల పరిషత్, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

గిరిజన యువతి మృతి

విశాలాంధ్ర - వై.రామవరం : మండలం లోని పి.ఎర్రగొండ గ్రామానికి చెందిన గిరిజన యువతి పల్లాల శ్రీలత లివర్ సంబంధించిన వ్యాధి కి గురై మృతి చెందింది. ఇటీవల ఆమె అనారోగ్యాన్ని తెలుసుకున్న రంపచోడవరం ఎంఎల్ఏ మిరియాల శిరీష దేవి ఈ నెల 9న ఆర్థిక సాయం చేయడం తో పాటు సొంత అంబులెన్స్ ఏర్పాటు చేసి హైదరాబాదులో వైద్యం అందిస్తామని తరలించడం జరిగింది. ఐతే ఆమె పరిస్తితి విషమించి శనివారం మృతి చెందింది.సరైన వైద్యం అందకపోవడం తోనే మృతి చెందినట్లు కుటుంబీకులు రోదిస్తున్నారు.

అందుబాటులోకి కేఎఫ్సి ఎపిక్ డిప్స్ పాప్‌కార్న్ స్ట్రిప్స్

విశాలాంధ్ర - పాడేరు : సాటిలేని, డ్రాయిల్వర్తి రుచి మరియు కేఎఫ్సి శ్రేణి యొక్క అజేయమైన క్రంచ్ తో కేఎఫ్సి యొక్క క్రిస్పీ, ఫింగర్ లికిన్ అందుబాటులోకి వచ్చినట్టు ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. చికెన్ స్ట్రిప్స్ యొక్క బోల్డ్ రుచులకు. క్రిస్పీ, టెండర్ మరియు సుగంధ ద్రవ్యాల మిశ్రమంతో పూత తో స్ట్రిప్ వస్తుందన్నారు. కేఎఫ్సి నుంచి ఇర్రెసిస్టిబుల్ ఫ్లేవర్ఫుల్ చికెన్ పాప్‌కార్న్ తక్కువ ధరకే లభిస్తుంది అన్నారు. 1200 కి పైగా కేఎఫ్సి రెస్టారెంట్లలో డైన్-ఇన్ మరియు టేకావే కోసం, కేఎఫ్సి వెబ్ సైట్ సంప్రదించాలని కోరారు.

కూలింగ్ క్యాన్లు వితరణ

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నూవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నూప అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం కూలింగ్ క్యానులను పాఠశాల ప్రధానో పాధ్యాయులు సిహెచ్ బాబురావు వారికి వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం సంభవించడం తో ఎండలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు అందరూ డీహైడ్రేషన్ బారిన పడకుండా వారి దాహాన్ని తీర్చుకోవడానికి ఉపయోగపడతాయని పదవ తరగతి విద్యార్థులు ఈ సంవత్సరం ఉన్నతమైన ఉత్తీర్ణను సాధించాలని కోరుకుంటూ పాఠశాలకు కూల్ వాటర్ క్యాన్లని ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల అసిస్టెంట్ సెక్రటరీ కారం రాము, సీనియర్ ఉపాధ్యాయులు శిరమయ్య, డివి వి,శేఖర్, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా అమ్ముతూ పట్టుబడిన వ్యక్తి

విశాలాంధ్ర - వీరఘట్టం : మండలంలోని హుస్సేన్ పరం గ్రామ శివారును సారా అమ్ముతున్నారని సమాచారంతో ఎస్సై జి కళాధర్ తన సిబ్బందితో దాడులు చేశారు, నాటు సారా ప్యాకెట్స్ అమ్ముతూ సిరిపురం శ్రీను అనే వ్యక్తి పట్టుబడ్డాడు ఆ వ్యక్తి వద్ద నుండి 124 (12.4 లీటర్లు) నాటు సారా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు, ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా నాటు సారాను తయారుచేసిన, విక్రయించిన అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

23వ రోజుకు చేరుకున్న దీక్ష

విశాలాంధ్ర - దంబ్రిగుడ : మండల కేంద్రంలోని ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి సాగు భూములు ఇచ్చిన భూబాధిత గిరిజనులు చేపట్టిన దీక్ష శనివారం 23వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బాధిత గిరిజనులు డొంబు, రాంచందర్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధి కల్పిస్తామని అధికారులు హామినిచ్చి ఇప్పటికి ఏడేళ్లు కావస్తున్న ఉపాధి కల్పించకుండా విస్మరించడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భూములు ఇచ్చిన తమకు కాకుండా బయట వ్యక్తులకు ఉపాధి కల్పించారని, దీని కారణంగానే బాధితులకు న్యాయం చేయడంలో నిలక్ష దారుణాలు ఇస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమం చేపడతామని విజనగ బాధితులు తెలిపారు. ఇప్పటికైన అధికారులు తమకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని వారు వేడుకున్నారు.

స్వచ్ఛ ఆంధ్రలో పాల్గొన్న ఐటీడీఏ పీవో

విశాలాంధ్ర - వై.రామవరం : మండలంలో ఎర్రంరెడ్డి పాలెం గ్రామంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమానికి రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం పాల్గొన్నారు. ప్రతిగ్రామంలో భూగర్భ జలాలు పెంచుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సూచించారు. ప్రతి గ్రామంలోనూ, ఇండ్లలో ఇంకుడుగుంటలు తప్పనిసరిగా ఉండాలని,దోమలు విజృంభించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తద్వారా వ్యాధులు సోకకుండా ఉండే అవకాశం ఉందన్నారు. ఉపాధి హామీ ద్వారా నిర్మించిన పలు ఇంకుడు గుంతలను ఆయన పరిశీలించారు. గ్రామం లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపాది జి.శ్రీనివాస్, ఎంపీడీవో రవికిషోర్, ఏపీఓ సాయిబాబా పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి : ఎంపీడీవో

విశాలాంధ్ర - గంగవరం : మురుగునీరు నిల్వ ఉండకుండా ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీవో వై.లక్ష్మణరావు సూచించారు. శనివారం గంగవరంలో సర్పంచ్ కలుముల అక్కమ్మ ఇంటి ఆవరణలో ఉపాధి హామీ పథకంలో భాగంగా వ్యక్తిగత ఇంకుడు గుంట నిర్మాణ పనులను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. వ్యక్తిగత ఇంకుడు గుంతల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన సూచించారు. ఉపాధి హామీ ఎపిఓ ప్రకాష్ మాట్లాడుతూ మండలంలో 863 సోక్ పిట్ లు నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి ఒక సోక్ పిట్ నిర్మాణానికి మండలానికి 1500 టార్గెట్ ఇచ్చారన్నారు. ప్రతి సోక్ పిట్ కి రూ.6 వేలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఓ ప్రకాష్ , పంచాయతీ కార్యదర్శి కృష్ణస్వామి కృష్ణస్వామి, టెక్నికల్ అసిస్టెంట్ బాల శ్రీనివాస్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థిని గెలిపించండి

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కుటమీ అభ్యర్థిని గెలిపించండి అంటూ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి శనివారం రాజవొమ్మంగి మండలంలో ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ ఓటర్లను కలిశారు,కూటమి తరపున పేరాబత్తుల రాజశేఖర్ ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసురున్నారని ఆయనకే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎమ్మెల్సీ ఎలక్షన్ పరిశీలకుడు దాడి రత్నాకర్, నియోజకవర్గ తెలుగుదేశం అధ్యక్షుడు మఠం భాస్కర్, నియోజకవర్గ ఇంచార్జి చెల్లుబోయిన శ్రీనివాస్, గొల్లపూడి పెద్దిరాజు, ముప్పన కేశవ్ పాల్గొన్నారు.

రక్తదానం చేయడానికి ముందుకు రావాలి

తహశీల్దార్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర - గంగవరం : ఈనెల 18న రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించ నున్న రక్తదాన శిబిరానికి ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం చేయాలని గంగవరం తాసిల్దార్ సిహెచ్ శ్రీనివాస రావు పిలువు నిచ్చారు. అల్లూరు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా సొసైటీ మహా రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలోనూ క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి రక్తదానం చేసేందుకు యువత ముందుకు వచ్చేలాగా ప్రయత్నించాలని ఆయన సిబ్బందికి సూచించారు.

చెత్త నుంచి సంపద సృష్టిపై దృష్టి సారించాలి : జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాలో గృహాల నుంచి సేకరిస్తున్న చెత్త నుంచి సంపదను సృష్టించే దానిపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. తడి,పొడి చెత్తలను వేరుచేసి,వర్మికం పోస్టుల ద్వారా సంపద సృష్టించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. దీనికి ఈఓపీఆర్డీలు, పంచాయతీ సెక్రటరీలు బాధ్యత వహించాలని కలెక్టర్ సూచించారు. పట్టణ, గ్రామాల్లో చేపట్టిన పారిశుధ్య వివరాలను యాప్ నందు నమోదుకావాలని అన్నారు. యాప్ నందు పారిశుధ్య వివరాలు నమోదు చేయకపోయినా, పారిశుధ్య పనులు చేపట్టకపోయినా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్, ఎంఎస్ఎంఈల సర్వేపై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్మికంపోస్టుకు జిల్లాలో మంచి గిరాకీ ఉందని, అటువంటి వర్మికంపోస్టును చెత్త నుంచి తయారు చేయవచ్చున్న సంగతిని కలెక్టర్ గుర్తు చేశారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో కంపోస్టులను ఏర్పాటుచేసి సంపదను సృష్టిస్తున్నారని, అదేవిధంగా వీలైనన్ని సంపద కేంద్రాలను ఏర్పాటుచేసుకో గలిగితే గ్రామాల పారిశుధ్యంతో పాటు ఆదాయం లభిస్తుందని తెలిపారు. అనంతరం ఎంఎస్ఎంఈల(సూక్ష్మ,చిన్న మరియు మధ్య తరహా సంస్థలు) సర్వే గురించి మాట్లాడుతూ సర్వేను సకాలంలో పూర్తిచేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రతి సచివాలయ పరిధిలో రోజుకు కనీసం ఐదు ఎం.ఎస్.ఎం.ఈల సర్వే చేయాలని లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, ఆదిశగా సర్వే పూర్తిచేయాలని కలెక్టర్ చెప్పారు. ఈ విషయంలో సంబంధిత అధికారులను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని, ఎంపీడీఓలు, మునిసిపల్ కమిషనర్లు ప్రతి రోజూ పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, మునిసిపల్ కమిషనర్ సిహెచ్. వెంకటేశ్వర్లు, డ్వామా పథక సంచాలకులు కె.రామచంద్రరావు, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్, ఎంపీడీఓలు, మునిసిపల్ కమిషనర్లు, ఈఓపీఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ సహాయకులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉష్ణోగ్రతల్లో స్వల్ప మార్పులు..సింగిల్ డిజిట్‌కు పడిపోయిన ఉష్ణోగ్రతలు

చింతపల్లిలో 8.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు

విశాలాంధ్ర - చింతపల్లి : అల్లూరి జిల్లా లోని పలు ప్రాంతాలలో కనిష్ట ఉష్ణోగ్రతలు చోటు చేసుకుంటున్నాయి. నిన్న, మొన్నటి వరకు చింతపల్లి లో స్థిరంగా 12 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కాగా, శనివారం నాటికి ఒక్కసారిగా 8.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలకు పడిపోయింది. ఈ మేరకు చింతపల్లి ఏజెన్సీ లోని చింతపల్లి, చౌడుపల్లి, లంబసింగి, తాజంగి తదితర ప్రాంతాల్లో మాత్రం చలి తీవ్రత అధికం గానే ఉంటోంది. శుక్రవారం వరకు 12.4 డిగ్రీల ఉష్ణోగ్రతలుతో స్థిరంగా కొనసాగినప్పటికీ శనివారం మాత్రం ఉష్ణోగ్రతల్లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. దీంతో చింతపల్లిలో 8.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. అదే క్రమంలో గూడెం కొత్తవీధిలో 7.9.. అరకు వ్యాలీలో 8.6.. జి.మాడుగుల 7.6.. హుకుంపేట 9.3.. పాడేరులో 9.6.., పెదబయలు 9.6..అనంతగిరి 15.2. కొయ్యూరులో 13.2.. దుంబ్రిగుడ 9.8.. ముంచంగిపుట్ 11.0 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయని స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏ డి ఆర్. ఆళ్ల అప్పలస్వామి తెలిపారు.

హెల్మెట్ ధరించడం వాహన దారుని బాధ్యత

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : రహదారి భద్రతా మాసోత్సవాలు 2025 బాగంగా శనివారం టి దుర్గ ప్రసాద్ రెడ్డి, జిల్లా రవాణా శాఖా ధికారి ఆదేశాల ప్రకారం యం.శశి కుమార్, మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ అద్వర్యంలో జి.సత్యనారాయణ, యన్ రమేష్ కుమార్, బి కాశిరామ్ నాయక్, ఎ వరప్రసాద్ అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్స్ డాక్టర్ పి నారాయణ రావు, మెడికల్ ఆఫీసర్ వెంకంపేట జంక్షన్ లో వాహన దారుల భద్రత కోసం పై రవాణా శాఖ అధికారులు "హెల్మెట్ పెట్టుకో కి చైన్ తీసుకో " అనే నినాదంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టారు. హెల్మెట్ పెట్టుకున్న ద్విచక్ర వాహనదారులకు మరియు సీట్ బెల్ట్ పెట్టుకుని డ్రైవ్ చేస్తున్న డ్రైవర్స్ కు కృతజ్ఞతలు తెలియ చేస్తూ వారికీ కీ చైన్లను ల ను అందచేస్తూ వినూత్న మరియు ఆకర్షణీయమైన కార్యక్రమం ను చేపట్టారు. ఈ సందర్భంగా రవాణా శాఖాధికారులు హెల్మెట్ ధరించడం భారం కాదని అది మన భాధ్యతని ప్రాణాలు కాపాడే అస్త్రమని వాహనదారులకు /డ్రైవర్లకు తెలియచేసారు. ఈ వినూత్న అవగాహన కార్యక్రమం చూసి వాహనదారులు మరియు పాదచారులు హర్షం వ్యక్తం చేసారు.

క్లోరినేషన్ చేసిన మంచినీటినే వాడాలి

అనంతగిరి - విశాలాంధ్ర : అల్లూరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అనంతగిరి మండలం గల అన్ని గ్రామ సచివాలయం పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో ,ఆశ్రమ వసతి గృహాలలో, ప్రాథమిక పాఠశాలలో మరియు అంగన్వాడి కేంద్రాలలో క్లోరినేషన్ తప్పకనిర్వహించాలని ఎంపిడిఓ ఎవివి కుమార్ తెలిపారు. శనివారం నాడు త్రాగునీటి సరఫరా ట్యాంకులను, సంబంధిత గ్రామ సచివాలయ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు ఏఎన్ఎం ల సమక్షంలో క్లోరినేషన్ మరియు ట్యాంక్ శుభ్రత ఏ విధంగా చేయాలి అన్న విషయంపై ప్రయోగపూర్వకంగా సంబంధిత పాఠశాలల మరియు అంగన్వాడి కేంద్రాల సిబ్బందికి చూపించడం జరిగింది.ఇకపై నుండి క్రమం తప్పకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి త్రాగునీరు సరపర ట్యాంకులను శుభ్రం చేయాలని ఆదేశించారు. అదే విధంగా క్లోరినేషన్లు మాత్రం ప్రతిరోజు చేయాలి. ఈ విధంగా క్లోరినేషన్ చేసిన నీటిని మాత్రమే త్రాగుటకు వినియోగించాలని సూచించడమైనది.దీని యొక్క ముఖ్య ఉద్దేశం కలుషితమైనత్రాగునీరు ద్వారా సంక్రమించే వ్యాధుల బారి నుండి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచాని తెలిపారు. అనంతగిరి మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ సోమెల రూతు నాగులు, మండల ఎడ్యుకేషన్ అధికారి బాలాజీ, అనంతగిరి మండల కేంద్రంలో గల ప్రభుత్వ గిరిజనబాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయు రాలు విమల కుమారి, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ దేవా, సచివాలయం అసిస్టెంట్ సంధ్య భారతి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఐఆర్‌పీడబ్ల్యూ సంస్థ డైరెక్టర్ మృతి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు, ఐ ఆర్ పి డబ్ల్యు సంస్థ డైరెక్టర్ పెద్దిరెడ్ల ప్రకాశ్ విజయనగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో గుండెపోటుతో శనివారం తెల్లవారుజామున మరణించారు.ఆయన మృతికి పట్టణంలో పలువురు సంతాపం తెలిపారు. స్వచ్ఛంద సంస్థ సేవకులుగా ఆయన విజయవంతంగా అనేక కార్యక్రమాలు చేశారని స్థానికులు కొనియాడారు.

ఇసుక తోడెందుకి వెళ్లి జేసీబీ బోల్తా

విశాలాంధ్ర - ఎటపాక : అర్ధరాత్రి ఇసుక తో దెందుకు వేల్లి జేసీబీ బోల్తా కొట్టిన ఘటన ఎటపాక మండలం తోటపల్లి గోదావరి సమీపంలో లో చోటుచేసుకుంది. అర్ధ రాత్రి సమయంలొ అడ్డు ఆదువు లేకుండా జిసిబీ తో రాత్రుళ్ళు ఇసుక అక్రమ రవాణా సాగిస్తూనారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఇసుక తొడిన అనంతరం జేసిబి మిసన్ గోదావరి ఇసుక రేవు తిరిగి ఒడ్డు ఎక్కే క్రమంలో అదుపు తప్పి ప్రమాద శాస్తు జిసిబి బోల్తా కొట్టింది. మిషన్ బోల్తా కొట్టే సమయంలొ డ్రైవర్ క్రిందకి దూకాడు. దీంతో ప్రాణాపాయం తప్పిందని స్థానిక ప్రజానీకం వాపోతున్నారు. ఇదిలా ఉంటే వ్యవసాయ బావి కొరకు వరలు దింపేందుకు జిసిబి వెళ్లి ప్రమాదానికి గురైందని రెవెన్యు అధికార్లు తెలిపారు. జెసిబి పురుషోత్త పట్నం గ్రామానికి చెందిన వారిదని సమాచారం.

పాఠశాల ఆవరణలో చెట్ల అక్రమ నరికివేత

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : మండలంలోని పెదబుడ్డిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిస్థితి ఎలా ఉందంటే కొండ నాలుకకు మందు వేయమని డాక్టర్ దగ్గరకు వెళ్తే ఉన్న నాలుకను ఊడగొట్టినట్టుంది. అక్కడ చెట్లు నరికిన తీరు. పాఠశాల ప్రహరీ గోడ నిర్మించాడానికి నిధులు మంజూరైతే ప్రహరి గోడ నిర్మాణానికి అడ్డు లేకపోయినా అడ్డున్నాయని నరికివేసిన తీరు ఆ గ్రామంలో వివాదం రేపింది. ఇదంతా తప్పని తెలిసిన దానికి వత్తాసు పలుకుతున్న ప్రధానోపాధ్యాయుని తీరు పరిశీలనకు వెళ్లిన మండల విద్యాధికారులు ఇద్దరూ తప్పు జరిగిందని తెలిసి ప్రధానోపాధ్యాయునికి ఏమి జరగకూడదనే ఆలోచన గ్రామస్తులకు విస్మాయానికి గురిచేస్తున్నాయి. అసలు ఏమి జరిగిందంటే ఈ పాఠశాలకు 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పథకం ద్వారా నాలుగు భాగాలుగా 39 లక్షల రూపాయలతో ప్రహరీ గోడ మంజూరయ్యింది. ఇది పాఠశాలకు శుభ సూచకమని తెలిసి గ్రామస్తుల సంతోషపడే లోపు పాఠశాల ఆవరణలో ఉన్న 63 నీలగిరి చెట్లు ఎటువంటి అనుమతి తీసుకోకుండానే ఉన్నతాధికారుల దృష్టిలో ఉంచకుండానే ప్రహరీ గోడ అడ్డుగా ఉన్నాయని గుత్తేదారులు పూర్తిగా నరికి వేశారు. వాస్తవానికి ఇవేమీ ప్రహరీ గోడ నిర్మాణానికి అడ్డు కాలేదని గ్రామస్తులు రెవెన్యూ అధికారులు తేల్చి చెబుతున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన రిపోర్టును స్థానిక విఆర్ఓ దూసి తిరుపతిరావు మండల తహసిల్దార్ కు అందజేశారు. కూడా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. ప్రసాదరావు దగ్గరుండి ఈ చెట్లను కొట్టించడం విశేషం వాస్తవానికి ఈ చెట్లు అక్కడ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నీడనిచ్చేలా ఉండేవి దీనిపై అక్కడకు పరిశీలనకు వచ్చిన మండల విద్యాశాఖ అధికారి 1 నాయుడు మండల విద్యాశాఖ అధికారి 2 మొగిలి శ్రీనివాసరావు ఎంపిడిఓ శంబంగి రమేష్ తప్పు జరిగిందని చెబుతున్న దానిని లిఖితపూర్వకముగా రిపోర్ట్ రాసి ఉన్నతాధికారులకు పంపించకపోవడం బాధాకరమని ఈ విషయం డిప్యూటీ డిఈఓ కృష్ణమూర్తికి తెలియజేయక పోవడం పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఉన్నతాధికారులకే తెలియాలి. దీనిపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎప్పటికీ గ్రామస్తులు మండల తాహసిల్దార్ రెడ్డి పకీరుకు మండల అభివృద్ధి అధికారి శంబంగి రమేష్ కు ఎంఈఓ 2 శ్రీనివాసరావుకు మరోమారు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు కూడా అయితే జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఇతర ఉన్నతాధికారులు కలుగజేసుకొంటే తప్ప తగు చర్యలు ఉండవని మరికొందరు గ్రామస్తులు తెలియజేస్తున్నారు.

ఇదంతా తప్పే పరిశీలిస్తాం

పాఠశాల ఆవరణలో ఉన్న చెట్లు అనవసరంగా నరకడం అనేది తప్పే దీనిపై పూర్తి పరిశీలన చేసి తగు చర్యలు నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తాం.

పి. కృష్ణమూర్తి డిప్యూటీ డీఈవో విద్యాశాఖ, పాలకొండ డివిజన్

రక్తమోడుతున్న రహదారులు...జాతీయ రహదారి విస్తరణతో పెరుగుతున్న ప్రమాదాలు

శుక్రవారం ఒక్కరోజే చోటు చేసుకున్న మూడు నాలుగు రహదారి ప్రమాదాలు.

క్షతగాత్రులతో కోలాహలంగా దర్శనమిస్తున్న ఆసుపత్రులు.

విశాలాంధ్ర - చింతపల్లి : మన్య ప్రాంతంలో జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో పరిమితికి మించి వాహనాలు నడుపుతున్న తరుణంలో ప్రమాదాలు సంభవించి రహదారులు రక్త మోడుతున్నాయి. ఇటీవల కాలంలో అంతర్ల సమీపంలో టీ తాగి నడుచుకుంటూ వెళ్తున్న ఆదివాసి ట్రస్ట్ సభ్యుణ్ణి మల్లవరం గ్రామానికి చెందిన యువకులు ద్విచక్ర వాహనంపై అతి వేగంగా వెళుతూ ఢీకొట్టిన సంఘటనలో ప్రమాదానికి గురైన ఆదివాసి ట్రస్ట్ సభ్యుడు అంగవికలుడుగా మారడంతోపాటు, ద్విచక్ర వాహనం పై ప్రయాణించి ప్రమాదానికి కారణమైన మల్లవరం గ్రామానికి చెందిన యువకుడు మరణించిన విషయం మరువకముందే శుక్రవారం అదే అంతర్ల గ్రామ సమీపంలో ఆ గ్రామానికి చెందిన పోలోజు మహాలక్ష్మి అనే వ్యక్తి నడుచుకుంటూ వెళ్తుండగా రహదారి విస్తరణ పనుల నిమిత్తం ఈ ఈ ప్రాంతానికి వచ్చిన యువకులు ద్విచక్ర వాహనంపై వెళ్తూ ఢీ కొట్టిన సంఘటనలో మహాలక్ష్మి కి కాలు విరిగింది. అదే క్రమంలో బెన్నవరం గ్రామానికి చెందిన తామర్ల పేతురు అనే యువకుడు ద్విచక్ర వాహనంపై ఆర్ వి నగర్ నుంచి సిరిబాల మీదుగా ప్రయాణిస్తూ కోరాపల్లి వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదం చోటు చేసుకున్న ఘటనలో తీవ్రంగా గాయపడ్డాడు. అదే క్రమంలో చింతపల్లిలో చోటు చసుకున్న మరో రెండు ప్రమాదాలలోను పలువురు గాయాలపాలై స్థానిక ఏరియా ఆసుపత్రికి రావడంతో శుక్రవారం రాత్రి ఆసుపత్రి ప్రాంగణం క్షతగాత్రులు, వారి కుటుంబ సభ్యులతో కోలాహలంగా కనిపించింది. ఈ వేరు వేరు ప్రమాదాలలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులకు స్థానిక వైద్యులు, వైద్య సిబ్బంది ప్రాథమిక చికిత్సను అందించి తీవ్రంగా గాయవడిన వారిని మెరుగైన వైద్య సేవల నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి, విశాఖ కింగ్ జార్జ్ ఆసుపత్రులకు తరలించారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరి గెలుపు కోసం ప్రచారం

విశాలాంధ్ర - హుకుంపేట : గిరిజన సంఘం,సీఐటీయూ,యూటీఎఫ్, పీడి ఎఫ్ ,ప్రజా సంఘాలు బలపరి చిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరి గెలుపు కోసం శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అనంతగిరి మండల%శీ% జడ్పీటీసీ దీసరి గంగరాజు మాట్లా డుతూ చట్ట సభలలో ఉపాధ్యా యుల సమస్యలపై, విద్యారంగ సమస్యల పై ,శాసన మండలి లో,సమస్యల పై ప్రస్తావించి, గళం విప్పి మాట్లాడేది పీడీఎఫ్ ఎమ్మెల్సీ లే నని అన్నారు.మన వాణి, మన భాణి శాసన మండలి లో కోరెడ్ల విజయ గౌరి నీ ఫిబ్రవరి 27 జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీరియల్ నంబర్ 1 లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ప్రశ్నించే నాయకులపై ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. సమస్యలపై పట్టున్న నాయకులను గెలుపు కోసం అందరి కృషి చేయాలని ఆయన పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీ యూ జిల్లా నాయకులు, స్థానిక మండల వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు, గిరిజన మహిళ సంఘం జిల్లా నేత సొంటేన హైమావతి, మండల గిరిజన సంఘం నాయకులు వలసనైని లక్ష్మణ్ రావు,కిల్లో రామారావు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎక్సైజ్ పోలీసులు

విశాలాంధ్ర - సీతానగరం : డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆదేశాల మేరకు స్థానిక ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో ఈరోజు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్టేషన్ పరిసరాలను శుభ్రపరిచి స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీఐ డి.పద్మావతి, ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : గుమ్మలక్ష్మీపురం మండలం ఎల్విన్ పేట పంచాయితీ లో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఐసిడిఎస్ పిడి స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ టి కనకదుర్గ ఎల్విన్ పేట పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్వాడీలో గల రికార్డులు మరియు వంట సామాగ్రి పరిశీలించారు. చిన్న పిల్లలతో కాసేపు ముచ్చటించారు. అనంతరం పంచాయతీలో వీధి వీధినా తిరిగారు స్థానిక ప్రజలతో మాట్లాడారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాల్మన్ రాజు, హౌసింగ్ ఏఈ రెడ్డి శ్రీనివాసరావు, ఐసిడిఎస్ ఇంచార్జ్ పిఓ రాజ్యలక్ష్మి, ఆర్ డబల్యూ ఎస్ ఏఈ ప్రవీణ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ డ్రైవర్ నిభందనలు పాటించాలి

జిలా ఎస్పీ మాధవరెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : రోడ్డు భద్రతా మాసోత్సవములలో బాగంగా పార్వతీపురం మన్యం జిల్లా తరుపున ముగింపు సభ శనివారం స్థానిక డిపో గ్యారేజీలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి. ఎస్.వి.మాదవ రెడ్డి, యం.శశి కుమార్, యం.వి.ఐ. డాక్టర్ పి.నారాయణ రావు, పాలకొండ డిపో మేనేజర్ వెంకటేశ్వరరావు, పార్వతీపురం డిపో మేనేజర్ ఈ ఎస్ కే దుర్గ,పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు మంచి ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలని, రోడ్డు నియమ నిబందనలు పాటిస్తూ, వారి కుటుంభ సభ్యులను దృష్టిలో పెట్టుకొని, బస్సులోని ప్రయాణికులకు సురక్షిత ప్రయాణం అందించేవిదంగా, రోడ్డు మీద వాహనదారుల మరియు పాదచారుల యొక్క ప్రాణాలు దృష్టిలో పెట్టుకొని బస్సులు నడపవలెనని కోరినారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసిలో విధులు నిర్వహిస్తూ ఇప్పటి వరకు ఒక్క ప్రమాదం కూడా చేయని పార్వతీపురం మన్యం జిల్లా లోని పార్వతీపురం, పాలకొండ మరియు సాలూరు డిపోలకి చెందిన 12మంది ఉత్తమ డ్రైవర్ లను వారి సతీ సమేతంగా సన్మాని0చినారు.

పీసా చట్టంపై కమిటీ సభ్యులు అవగాహన కలిగి ఉండాలి

ఎంపీడీవో ఎస్కెవి ప్రసాద్, జెడ్పీటీసీ వార నూకరాజు

విశాలాంధ్ర - కొయ్యూరు : పీసా చట్టాన్ని సద్వినియోగం చేసుకునేందుకు కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని మండల అభివృద్ధి అధికారి ఎస్ కె వి ప్రసాద్ తెలియజేశారు. శనివారం మండల అభివృద్ధి కార్యాలయం సమావేశ మందిరంలో పిసా సభ్యులకు ప్రజాప్రతినిధులకు రెండవ రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్ జెడ్పిటిసి వార నూకరాజు మాట్లాడుతూ పీసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. ముఖ్యంగా గ్రామాలు అభివృద్ధికి సమిష్టి సహకారం ఉంటేనే గ్రామాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధ్యం అవుతుందని దీనికోసం అందరూ కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా స్థానిక ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు పీసా కమిటీ విధి విధానాలపై స్పష్టంగా వివరించారు. ఈ శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చూసించారు అలాగే ఈ శిక్షణ తరగతులకు2 27 హాజరు కావలసి ఉండగా 215 మంది హాజరయ్యారని తెలిపారు.

కొనాపురం రహదారి నిర్వహణపై పరిశీలన

రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ శంకర్రావు

అనంతగిరి - విశాలాంధ్ర : మండల పరిధిలో కోనాపురం పంచాయతీ లో ఎస్టి కమిషన్ చైర్మన్ డివిఎస్ శంకర్రావు, ఎస్టి కమిషన్ మెంబెర్ రామలక్ష్మి పర్యతించారు. ముఖ్యంగా కొణాపురం ప్రధానమైన రహదారి తారు రోడ్డు నిర్వహణ కొరకు పరిశీలించడం జరిగింది. ఈ రహదారి విషయమై ప్రభుత్వం తో చర్చిస్తామని తెలిపారు. అలాగే పి టి జీ. వీఎం జన్మ పక్క ఇల్లు నిర్మాణం చేవడుతున్న రైతులతో మాట్లాడడం జరిగింది. నిధులు దుర్వినియోగం చేయకుండా ఇల్లు నిర్మించుకోండి అని చెప్పడం జరిగింది, గ్రామస్తులు వినతిపత్రం అందజేస్తూ ముఖ్యంగా ఇసుక రవాణా కొరకు కిరాయి అధికంగా తీసుకుంటున్నారని ఇసుక రమణ తగ్గించాలని గ్రామ ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో కోనాపురం సర్పంచ్ దుబాయ్ అప్పలమ్మ ఎంపీటీసీ సోమేళా అరుణ ఉప సర్పంచ్ కిలో సంయుక్త మండల వైసీపీ ప్రెసిడెంట్ సూర్యనారాయణ తడబారీ మెతుల ఎంపిటిసి దుయ్య సుబ్బారావు, వీసా కమిటీ పూజారి మంగళ, గ్రామ పెద్ద పూజారి.గాసి, పూజారి దున్ను, గుబ్బయి రఘునాథ్ ఇసా కమిటీ ప్రెసిడెంట్ గుబ్బాయి దొంబు 10 గ్రాముల వార్డు మెంబర్లు గ్రామస్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన శనివారం జరిగింది.ప్రాంగణంలోగల పిచ్చి మొక్కలను శుభ్రంచేసి, అందంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. ప్రతి నెలా మూడవ శనివారంస్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం పిలుపునిచ్చిన సంగతి విదితమే. అందులో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని కలెక్టరేట్లో నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్లు, అధికారులు, ఉద్యోగులు, పారిశుధ్య సిబ్బంది తదితరులు భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మన ఇంటి పరిసరాలను ఎంత పరిశుభ్రంగా ఉంచుతామో అంతే పరిశుభ్రతతో కార్యాలయ పరిసరాలను ఉంచాలని, కలెక్టరేట్ ప్రాంగణమే కాకుండా, ప్రతి కార్యాలయ పరిసరాలను పరిశుభ్రతగా ఉంచాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పారిశుధ్య విధుల్లో విశేష సేవలు కనబరచిన పారిశుధ్య కార్మికుడు జలగొడుగుల చిరంజీవికి కలెక్టర్ ఈ సందర్భంగా దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం పారిశుధ్య కార్యక్రమంపై జాయింట్ కలెక్టర్ కు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, కెఆర్ ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రా రెడ్డి,మునిసిపల్ కమిషనర్ సిహెచ్. వెంకటేశ్వర్లు,కలెక్టర్ కార్యాలయంలోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, అధికారులు, ఉద్యోగులు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.